

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | శనివారం 04 నవంబర్ 2023 | www.navatelangana.com

చరిత్ర సృష్టించేందుకు కామారెడ్డి ప్రజలు సిద్ధంగా ఉండాలి

- కేసీఆర్ గజ్వేల్‌లో 2 సార్లు గెలిచినా అభివృద్ధి శూన్యం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



7లో..

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో పౌరుల భాగస్వామ్యం కీలకం

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్
- అధికారులతో సమీక్ష సమావేశం



8లో..

కాంగ్రెస్ ఇవ్వదు.. ఇస్తే కండ్లమంట

- 24 గంటల కరెంట్ అవసరం లేదట!
- రైతు బంధు దుబారా అంటా..
- 50 ఏండ్లలో ఏం చేసింది..?
- ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటువేయాలి
- ఆర్మూర్ ప్రజాఆశీర్వద సభలో కేసీఆర్



అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్.. పక్కన జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

దేశాన్ని, రాష్ట్రాన్ని 50 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు ఏం మేలు చేసిందని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని చెబుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి పార్టీ మనకు అవసరమా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు, వచ్చాక చేసిన అభివృద్ధి ప్రజలకు కండ్ల ముందే కనబడుతుందని, కావున ప్రజలు ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని సూచించారు. నా బావ చెప్పిండు.. బంధువు చెప్పిం డని కాకుండా.. ఆలోచన చేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఆర్మూర్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం ఆర్మూర్‌లోని ఆలూర్ బైపాస్ రోడ్డులో ప్రజాఆశీర్వాద సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ఆదాయం పెరిగేకొద్దీ సంక్షేమ పథకాలు పెంచుతున్నామని చెప్పారు. తెలంగాణ కోసమే బీఆర్ఎస్ పుట్టిందన్న కేసీఆర్.. ఆర్మూర్ నియోజకవర్గ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పజలకు మేలు చేసేది బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే అని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలంతా బ్రహ్మాస్త్రాన్ని సంధించాలంటూ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా తమ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన పథకాలను వివరించారు. కొత్తగా అందించబోయే పింఛన్లు రైతుబంధు రైతు బీమా పథకాలపై హామీ ఇస్తూ ▸ మిగతా 2లో...



నామినేషన్‌లు షురూ

- తొలిరోజు మిశ్రమ స్పందన
- కామారెడ్డిలో 4, బోధన్‌లో ఒక నామినేషన్ దాఖలు
- ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు



కామారెడ్డిలో నామినేషన్ స్వీకరిస్తున్న అధికారి

నవతెలంగాణ-విలేకరులబృందం

రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయింది. దీంట్లో భాగంగా నామినేషన్‌ల స్వీకరణ చేపట్టారు. తొలి రోజు నామినేషన్‌లకు మిశ్రమ స్పందన వచ్చింది. కామారెడ్డి నియోజకవర్గంలో నలుగురు నామినేషన్‌లు వేయగా, బోధన్ నుంచి ఒకరు నామినేషన్ వేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాలకు గాను తొలి రోజు రెండు నియోజకవర్గాల్లో 5 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషనలు స్వీకరించనున్నారు. 13వ తేదీ వరకు స్క్రూట్నీ చేపట్టి 15వ తేదీ వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు విధించారు. 16వ తేదీ నుంచి ప్రచారం హోరెత్తనుంది. 30వ తేదీనా గురువారం పోలింగ్ చేపట్టి డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడించనున్నారు. ▸ మిగతా 2లో...

మార్గదర్శకాలు పాటిస్తూ.. నిబంధనలు అమలు చేయాలి

- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, సీపీ



సీపీతో కలిసి నామినేషన్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటిస్తూ నియమనిబంధనలు అమలు చేయాలని అధికారులకు ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్‌తో కలిసి శుక్రవారం నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నగరపాలక సంస్థ నూతన భవనంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని, నగర పాలక సంస్థ పాత భవనంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే. రిటర్నింగ్ అధికారులు ఎం.మకరంద్, రాజేంద్రకుమార్ లకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ▸ మిగతా 2లో...

పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించే పార్టీలను బలపర్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్



మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించే పార్టీలను బలపార్చలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజలకు మాయమాటలు చెబుతూ ఓట్లు వేసేంతవరకు మాయ మాటలు చెబుతూ మేనిఫెస్టోలో ప్రజలను భ్రమలో దించి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత ప్రజలను మర్చిపోతున్నారని అన్నారు. ఓట్లు అయిపోయిన తర్వాత ప్రజల మీదా భారాలు వేసి అన్నీ రకాల ధరలు పెంచి ప్రజల లను పీల్చి పిప్పి చేస్తున్నారని కావున ప్రజలు అలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

కనీసం రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి కుటుంబం పిల్లల చదువులకు అదేవిధంగా కుటుంబంలో వైద్య ఖర్చులకే తన సంపాదించింది ▸ మిగతా 2లో...

c m y k

మార్గదర్శకాలు పాటిస్తూ..
నిబంధనలు అమలు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నామినేషన్లు సమర్పించేందుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన వసతులు అన్ని అందుబాటులో ఉంచాలని, హెల్ప్ డెస్క్ ద్వారా సహాయం అందించాలని, అవసరమైన దరఖాస్తు ఫారాలను సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, నియమనిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ.. ఈ నెల 10 వ తేదీ వరకు కొనసాగనున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కోసం జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించి, మిగితా రోజుల్లో ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను దష్టిలో పెట్టుకొని ఆర్.ఓ కార్యాలయాల వద్ద ఏసీపీ స్థాయి అధికారి నేతత్వంలో సాయుధ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు తలెత్తకుండా 100 మీటర్ల నిబంధనను అమలు చేస్తున్నామని తెలిపారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. కాగా, ఆన్‌లైన్‌లో కూడా నామినేషన్లను పంపించే వెసులుబాటు ఉందని, ఎన్నికల ప్రచారానికి సంబంధించి కూడా సువిధ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకుంటే నిబంధనలకు లోబడి ఉన్నవాటికి 48 గంటలలోపు అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉంటూ, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తోడ్పాటును అందించాలని కోరారు.

చికిత్స పొందుతూ ఉపాధ్యాయుడి మృతి

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని శివాలయం వద్దనున్న పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రాచర్ల నాగభూషణం (53)చికిత్స పొందుతూ మృతి చెందాడని కుటుంబీకులు శుక్రవారం పేర్కొన్నారు. రెండు రోజుల కిందట పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయనకు విపరీతమైన తలపోటు రావడంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. హై బీపీతోనే మృతి చెంది ఉండవచ్చని కుటుంబీకులు భావిస్తున్నారు. ఆయన మరణం ఉపాధ్యాయ సంఘానికి తీరని లోటని పిఆర్‌టీయూ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ పేర్కొన్నారు.

అభ్యర్థుల ఖర్చును పక్కాగా నిర్వహించాలి

- వ్యయ పరిశీలకులు పరా శివమూర్తి

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికలలో అభ్యర్థులు చేసే ఖర్చును అకౌటింగ్ టీమ్ పక్కాగా నిర్వహించాలని వ్యయ పరిశీలకులు పరా శివమూర్తి సూచించారు. జిల్లాకు వ్యయ పరిశీలకులుగా వచ్చిన పరా శివమూర్తి శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నోడల్ అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులు, ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి, ఎస్ ఎస్ టి, తదితర బృందాలు, ఎన్నికల విభాగం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులనుదేశించి మాట్లాడుతూ అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి ఎలా లెక్కించాలి, రిజిస్టర్లల్లో ఎలా నమోదు చేయాలో అకౌంటింగ్ టీమ్ కు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వీడియో సర్వేలెన్సు టీమ్ ఇచ్చే వీడియో ఫుటేజీ, ఎవిడెన్స్ ఆధారంగా ఖర్చును లెక్కించి జాగ్రత్తగా అభ్యర్థి షాడో రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్ , ఏం.సి.ఏం.సి.తదితర అన్ని కమిటీలు నుండి సమాచారాన్ని సేకరించి వాటి ఆధారంగా ఖర్చును లెక్కిస్తూ రోజు వారి నివేదికలు సమర్పించాలని సూచించారు. అభ్యర్థి ఖర్చు రిజిస్టర్‌తో సరిపోల్చుకోవాలన్నారు. అకౌంటింగ్ నిర్వహణలో ఏ అనుమానాలున్న వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు.

ఈ నెల రోజులు అత్యంత కీలకమని, అకౌంటింగ్ టీమ్ సమన్వయంతో పనిచేయాలని కోరారు. వ్యయ నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం సూచంచిన మార్గదర్శకాల సంగ్రహ పుస్తకం తెలుగులో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అందించాలని సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ప్రజలు జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించి విధంగా సి-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబరుతో పాటు వాట్సాప్ ద్వారా వాయిస్ మెస్సెజి లు ఇచ్చుటకు, మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయుటకు కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పనిచేసే విధంగా తగు ఏర్పాట్లు చేయవలసినదిగా సూచించారు.

అభివృద్ధి సంక్షేమానికే మా మద్దతు

- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/పెద్దకొడప్‌గల్



ఎల్లారెడ్డిలో,



పెద్దకొడప్‌గల్‌లో

ఎల్లారెడ్డి మండలం లోని అడివిలింగాల్ , వెంకట పూర్ గ్రామాల నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలను వీడి జాజల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జాజాల సురేందర్ అనునిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజాసమస్యలను తీర్చుతు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్టు తెలిపారు. చేరిన వారిలో వెంకటపూర్ గ్రామస్తులు ఉప సర్పంచ్ శివ కుమార్,జీవన్, వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్,కంచుమల్లే మహేందర్ బి జేపీ బూత్ కమిటి అధ్యక్షులు, శ్రీకాంత్,శ్రీనివాస్, రవీందర్, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అధిములం సతీష్,ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, వెల్లుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు, బి ఆర్ ఎస్ నాయకులు సూతర్ సాయిలు, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారన్ని ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా బేగంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 46 మంది పార్టీలోకి చేరారు. వీరికి షిండే పార్టీ ఖండువ వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు లోకల్‌లో అభ్యర్థులు లేక ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తిలను తీసుకొని వస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు జుక్కల్ నియోజకవర్గంలో ఎం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ శివరాం, మండల పార్టీ అధ్యక్షుడు విజయ దేశాయ్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు సతీష్ యాదవ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గుండె రావుపటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖండేరావు పటేల్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, మండల్ యూత్ ప్రెసిడెంట్ చిప్ప రమేష్, సుధీర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్‌లు షురూ

-మొదటిపేజీ తరువాయి

కామారెడ్డిలో తొలిరోజు నాలుగు నామినేషన్‌లు



మద్నూర్‌లో బందోబస్తు

కామారెడ్డి : నామినేషన్ల పర్వం శుక్రవారం మొదలు కాగా కామారెడ్డి నియోజకవర్గంలో 4 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్, ఎల్లారెడ్డి నియోజక వర్గాల నుండి ఒక్క నామినేషన్ దాఖలు కాలేదన్నారు. కామారెడ్డి నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థులుగా వెంకన్న గుగులోతు, ఆరోళ్ల నరేష్, చిట్టిబొయిన సులోచన రాణి నామినేషన్లు దాఖలు చేయగా, బి.ఎస్.పి అభ్యర్థిగా ఉడ్తవార్ సురేష్ గౌడ్ ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేశారని ఆయన తెలిపారు.

బోధన్‌లో ఒకటి..

బోధన్ : బోధన్ అసెంబ్లీ స్థానానికి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఎం.డీ.శార్జిల్ ఫర్వేజ్ ఆల్ ఇండియా మజ్లిస్ ఈ ఇంకిలాబ్ మిలాత్(ఏఐఎంఐఎం) పార్టీ తరపున నామినేషన్‌ను బోధన్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రాజాగౌడ్ కు అందించారు. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవడంతో నోటీసును ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజాగౌడ్ నోటీస్ బోర్డుపై అంటించారు.

నామినేషన్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు

బోధన్ ఆర్డీఓ కార్యాలయం నామినేషన్ల స్వీకరణ కేంద్రం కావడంతో కేంద్రం సమీపంలో ఎవరు సంచరించకుండా వంద మీటర్ల వరకు ఆంక్షలు విధించి పోలీసులతో పాటు కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ ప్రేమ్ కుమార్ పోలీసు బందోబస్తు పర్యవేక్షించారు.

జుక్కల్‌లో నిల్

మద్నూర్ : ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయినా జుక్కల్‌లో తొలి రోజు నామినేషన్లు దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరి ఐఏఎస్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎండి తెలిపారు. నామినేషన్‌ల ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కావడంతో మద్నూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎన్నికల అధికారి భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల దాఖలకు అభ్యర్థి వెంట నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.

నసురుల్లాబాద్ : బాన్సువాడ నియోజకవర్గం లో శుక్రవారం నామినేషన్లు రాలేదని ఎన్నికల నిర్వహణ అధికారి ఆర్డిఓ భుజంగా రావు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ఎవరైనా నామినేషన్ వేసేవారు 11 గంటల నుంచి మూడు వరకు నామి నేషన్ వేయవ చ్చునని ఆయన సూచించారు.

ఉచిత విద్య, వైద్యం అందించే పార్టీలను బలపర్చాలి

-మొదటిపేజీ తరువాయి

అంతా మెజార్టీగా ఖర్చులు పెట్టాల్సి వస్తుందని, కావున రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యను అందిస్తామని అదేవిధంగా ఉచిత వైద్యాన్ని అందిస్తామని చెప్పడం లేదని అన్నారు. సబ్సిడీలు ఇస్తున్నారే తప్ప విద్య వైద్యాన్ని ఉచితంగా ఇవ్వడం లేదని అన్నారు.

ఇప్పటికైనా రాజకీయ పార్టీలకు ప్రజల మీద ప్రేమ ఉంటే వాళ్ల పార్టీల ఆధ్వర్యంలో ఉచిత విద్య, వైద్యం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాంటి పార్టీలను ప్రజల ఆదరించాలని కోరారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సూచన మేరకు ఈ ఎన్నికల్లో ఎవరికి సపోర్ట్ చేయాలనేది వారం రోజుల్లో జిల్లా లో నిర్ణయం చేస్తామని కార్యకర్తలు సంసిద్ధం కావాలని అప్పటివరకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చేంతవరకు కార్యకర్తలు సమన్వయం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్, ఎల్లారెడ్డి పట్టణ నాయకులు కె. ప్రదీప్, ప్రకాష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇవ్వదు.. ఇస్తే కండ్లమంట

-మొదటిపేజీ తరువాయి

ఓటు నిర్ణయం మీదేనని అన్నారు. ఇప్పటి వరకు బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. బి ఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయో ప్రజలు గుర్తించాలని, ఓటు వేసే ముందు ఏ పార్టీ అభ్యర్థి మేలు, అభ్యర్థి కంటే ఆయన వెనుక ఉన్న పార్టీ ఎలాంటిదో గుర్తించాలని మన బంధువులు చెప్పినారో, దోస్తులు చెప్పినారో అని విని చెడిపోకుండా మంచి ఆలోచన చేసి ఓట్లు వేయాలన్నారు.

తెలంగాణ ఉద్యమం నుండి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కుటుంబంలో ఒక సభ్యుడుగా ఉన్నారని ఉద్యమం చేస్తున్నారని, ఆ సమయంలో నేను కరీంనగర్ సమావేశంలో ఉండగా ఇక్కడిక వచ్చినానని, ఎర్ర జొన్న రైతన్నల బకాయిలను తెలంగాణ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ఆర్మూర్ ప్రాంతంలో రైతాంగం ఎక్కువగా ఉందని అంకాపూర్ గ్రామ చైతన్యంతో వందలాది గ్రామాలు అభివద్ధిలోకి వచ్చాయని అన్నారు.

ఎన్నికలు వస్తే అబద్ధాలు చెప్పడం రకరకాల దుష్ప్రచాలు చేయడం జరుగుతుందని, ఓటు అనేది మన తలరాతను మారుస్తుందని అభ్యర్థి ఎటువంటి వ్యక్తి మంచి చెడు పార్టీ నడవడిక చూడాలని అన్నారు. ఈ రాష్ట్రంలో సాగునీళ్ల, కరెంటు లేక వలసలు ఎక్కువగా ఉండేవని, తెలంగాణ వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని స్థిరీకరణ చేయాలని రైతుబంధు పథకాన్ని పుట్టించింది కేసీఆర్ అన్నారు. పిసిసి అధ్యక్షులు ఉత్తంకుమార్‌రెడ్డి కరెంటు రైతుబంధు ఇవ్వవద్దని చెప్పడం హాస్యస్పదమని అన్నారు.

ధరణిని తీసేస్తే దళారుల రాజ్యం వస్తుందన్న కేసీఆర్.. దళిత బంధువును పుట్టించింది బి ఆర్ఎస్ ప్రభుత్వమే అని,, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆలూర్ డొంకేశ్వర్ మండలాల్లో ఏర్పాటులో ఒక పట్టు పట్టి సాధించుకున్నట్టు తెలిపారు.

ఆశన్న గారి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినారని ముఖ్యమంత్రి కెసిఆర్ సహాయ సహకారాలతో అనేక అభివద్ధి పనులు చేసినట్టు తెలిపారు. మరోసారి అవకాశం కల్పించాలని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదనా చారి, రాజ్యసభ సభ్యులు బాల్కొండ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి సురేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆరుట్ల రాజేశ్వర్, పట్టణ, ఆలూరు మండల అధ్యక్షులు పూజ నరేందర్,, ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, తార, స్థానిక కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కురుమలకు అండగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్

- సబ్సిడీపై గొర్రె పిల్లల పంపిణీ చేశాం
: ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త
- కురుమలతో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

కురుమలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉన్నారని, సబ్సిడీపై గొర్రె పిల్లల పంపిణీ చేశారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. కేసీఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కురుమ ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిగాల మాట్లాడుతూ.. కురుమ కులస్తులు ఆర్థికంగా వృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్సిడీపై గొర్రె పిల్లలను పంపిణీ చేశారన్నారు. కురుమ కులస్తుల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు నగరంలోని ప్రతి కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 60 లక్షల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఒకవైపు నిజామాబాద్ అభివృద్ధి చేస్తూనే మరోవైపు కుల సంఘాలకు గౌరవాన్ని ఇస్తూ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. నగరంలో ఐటి టవర్ నిర్మించి 400 సాఫ్ట్ వేర్ కొలువులను యువతకు అందించామని తెలిపారు. రైల్వే కమాన్ వద్ద నీరు నిలువ అయి ట్రాఫిక్ జామ్ అయ్యేదని, ఈసమస్యను తీర్చేందుకు ఆర్‌యుబి నిర్మించామని అన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే 400 రూ.లకే వంట గ్యాస్, సౌభాగ్య లక్ష్మీ పథకం కింద నిరుపేద మహిళలకు 3000 రూపాయల జీవన భృతి, అన్నపూర్ణ పథకం కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇస్తామని తెలిపారు. నిజామాబాద్ నగరం మరింత అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, కురుమ సంఘం నగర అధ్యక్షులు గోపరి లక్ష్మణ్, కార్పొరేటర్ బైభాన్ సుధ, మాజీ కార్పొరేటర్ గోపరి సుగుణ, అర్ ఎల్ నర్సింహ, ప్యాట సంతోష్, చెగంటి గంగాధర్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



బిగాల గణేష్ గుప్తకు గొర్రెపిల్లను అందిస్తున్న కురుమ కులస్తులు

ఎంసిఎంసి కేంద్రాన్ని పరిశీలించిన అబ్జర్వర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు చిన్మయ్ పాటిల్ ప్రభాకర్ (ఇండియన్ సివిల్ అకౌంట్స్ సర్వీస్ అధికారి) శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. అంతకుముందు అబ్జర్వర్ చిన్మయ్ పాటిల్ పలు చెక్ పోస్టుల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పనితీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును పరిశీలించారు. అబ్జర్వర్ వెంట ఎంసిఎంసి కమిటీ మెంబర్ సెక్రెటరీ ఎస్.పద్మశ్రీ, నోడల్ అధికారి పాపయ్య, ఈడీఎం కార్తీక్, లైజన్ అధికారి గంగాధర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పుప్పాలపల్లి గ్రామంలో తౌడ కాశామణి ఇంట్లో సోమవారం షార్ట్ సర్క్యూట్‌తో వస్తువులు, టీవీ, నిత్యావసర సరుకులు కాలిపోయాయి. దాదాపు రెండు లక్షల వరకు నష్టం జరిగిందని కుటుంబీకులు తెలిపారు. విషయం తెలుసుకున్న ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి శుక్రవారం పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ధావుల పోసాని, సంతోష్, యాటకర్ల దేవేష్, గ్రామస్తులు, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పీపీఆర్ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజ్



మందులు పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో మేకలు గొర్రెలకు ఉచిత పెస్టీ డేస్ పెటిటిస్ రుమినెంట్స్ టీకాలు వేయించినట్టు మండల పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజ్ తెలిపారు. బాల్కొండ, చిట్టాపూర్ గ్రామాలలో గొర్రెల పంపిణీ పథకం ద్వారా వచ్చిన 8 గొర్రెల యూనిట్లకు గాను 8మంది లబ్దిదారులకు 100కేజీల చొప్పున దాన , మందులు అందించటం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో వి ఏ జ్యోతి, గోపాలమిత్ర ప్రణీత్, మల్లయ్య, షకీల్, బాల్కొండ, చిట్టాపూర్ యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు. అన్ని గ్రామాలలో రైతులు టీకాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్య అధికారి సూచించారు.

మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

భీంగల్, వేల్పూర్, మోర్తాడ్ మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుండి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. భీంగల్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు షెవ్వ అశోక్, ఫణీంద్ర, రవీంద్ర, ప్రసన్న కుమార్ కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. వేల్పూర్ మండలం మాక్లూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి ఆయన అనుచరులు బిఆర్ఎస్‌లో చేరారు. మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ చిన్నారెడ్డి తిరిగి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. శుక్రవారం వేల్పూర్ లోని స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు వారి అనుచరులకు, యువకులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న మంత్రి వేముల

మహిళ శవం లభ్యం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని చిన్నాపూర్ అర్బన్ పార్కు పక్కన గల చిల్డ్రన్ పర్కులో గుర్తుతెలియని సుమారు (30-35) గల మహిళ శవం లభ్యమైనట్లు తెలిపారు. మృతురాలికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే మాక్లూరు పోలీస్ స్టేషన్ నెంబర్ ఎస్సై సుధీర్ రావు, 8712659846, నిజామాబాద్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ 8712632843 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ అధ్యక్షతన గడపగడపకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6 గ్యారెంటీ పథకాలకు వృద్ధులు, రైతులు, మహిళలు, యువత, ఆకర్షితులై పార్టీ గెలుపొందడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జి సాయి రెడ్డి, ధనుంజయ్, జావిద్ ఉద్దీన్, గ్రామ అధ్యక్షులు చీరడి రవి, హనుమంతరావు, గొజ్జ భూమయ్య, సిద్ద సాయిలు, అమీర్ బేగ్, సాయిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బోర్గంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన రెడ్ క్రాస్ ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించిందని రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ ఉపాధ్యక్షులు అశ్ఫక్ అహ్మద్ తెలిపారు. ఈ శిబిరంలో 78 మంది వృద్ధులకు రక్త పరీక్షలు, బిపి షుగర్, పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, డాక్టర్ సాయి కిరణ్, పిఆర్ఓ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి సుమన్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పుట్టి నడిపి నాగన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌ను హ్యాట్రిక్ మెజార్టీతో గెలిపించాలి

- ప్రచారం ప్రారంభించిన బాజిరెడ్డి జగన్

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్, బాజిరెడ్డి గోవర్ధన్ కి ఓటేయాలని శుక్రవారం పచారం ప్రారంభించారు. ముందుగా పెద్దమ్మతల్లి దర్శనం చేసుకుని ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేయాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి వాళ్ళ మాటలు నమ్మొద్దని, వాళ్లకు ఎలక్షన్ టైంలో ప్రజలు గుర్తుకొస్తారే తప్ప తరువాత పట్టించుకోరని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాకే రైతుబంధు, రైతు బీమా, వృద్ధాప్య పెన్షన్లు పథకాలు వచ్చాయని, ఇప్పటికైనా ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. అందరి ఆశీస్సులతో బాజిరెడ్డి గోవర్ధన్‌ను హ్యాట్రిక్ మెజార్టీతో గెలిపించాలని, రూరల్ నియోజకవర్గం జిల్లాలో ఆదర్శంగా నిలుపుతారని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి కమలా నరేష్, ఎంపీపీ లతా కన్నీరం, శ్రీనివాసరావు, ఉమాపతిరావు నిమ్మల మోహన్ రెడ్డి, సతీష్ రెడ్డి, అజీమ్ సర్పంచులు ఖ్యాతం రవి, సిద్ధార్థ, ముత్యంరెడ్డి, పరుశురామ్, కోల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



ప్రచారం చేస్తున్న బాజిరెడ్డి జగన్

బాధితులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన బోయి సత్తెమ్మ సాయిలు ఇల్లు దగ్ధం కాగా వాకి కుటుంబానికి సర్పంచ్ల జిల్లా ఫోరం ఉపాధ్యక్షులు వికార పాషా ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వం కోల్పోయిన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు భూమేష్, కే సాయిలు, డైరెక్టర్ సాయిలు, జాడి సాయిలు, మధు, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రచారం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించామని మండల యువజన విభాగం అధ్యక్షుడు వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ రాబోయే ఎలక్షన్లో చేతి గుర్తుకు ఓటేసి డాక్టర్ భూపతి రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలలో రైతులకు గిట్టుబాటు ధర, 200 యూనిట్లు కరెంటు, చదువుకున్న మహిళలకు ఎలక్ట్రికల్ స్కూటీ, నిరుద్యోగ భృతి 3016 రూపాయలు, గృహలక్ష్మి షాది ముబారక్ ఇటువంటి మరెన్నో పథకాలను అందించనున్నట్టు గ్రామస్తులకు వివరించారు .కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నరెడ్డి , ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాప్పరీ వినోద్, బట్టు శ్రీనివాస్, ముత్తునూరు గంగాధర్. (అబన్) మధరి ధనియాల్, గోడ సాగర్, బట్టు రణవీర్, గోడ అరుణ్, గోడ సారిన్ బెతుర్, సుంకరి సుధాకర్, జిల్లా జనరల్ సెక్రెటరీ గన్న లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, మునరాబాద్ బాలయ్య, మైనార్టీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్, రైమత్ అలీ, నియామత్ అలీ, మండల ఉపాధ్యక్షులు యూత్ కేసుపల్లి ప్రణయ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కనక రవి, తాటిపల్లి నర్సారెడ్డి, కాటిపల్లి తెల్లన్న, జై గంగారం, బెంజిమెన్ సాయిలు, డేవిడ్ ,మహమ్మద్ హైమత్, మునిపల్లి రాజేశ్వర్, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, మహిళలు, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు, యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్, ఏఎస్‌వో, అధికారులు

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వానాకాలం 2023 - 24 సీజన్ కు సంబంధించి వరి ధాన్యం సేకరణ కోసం జిల్లాలో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు వీలుగా జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన గోడ ప్రతులను అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డితో కలిసి కలెక్టర్ శుక్రవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ క్వింటాల్‌కు రూ.2203, సాధారణ రకానికి రూ. 2183 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జగదీష్, పౌర సరఫరాల శాఖ ఏఎస్ఓ రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/మోపాల్

మండలంలోని కలిగోట గ్రామాని కి చెందిన బిజెపి కాంగ్రెస్ చెందిన సభ్యులు దాదాపు 60 మంది సభ్యులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరినట్లు ఎంపీటీసీ జయ గిరిధర్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జెడ్పిటిసి జగన్, మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్, సమక్షంలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చేతన విజయ రెడ్డి, ఉపసర్పంచ్ నాయక రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్న భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్:మండలంలోని బోర్గం (పి) గ్రామానికి చెందిన వివిధ సంఘాల నాయకులు దాదాపు 50 మంది నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ కచ్చితంగా ఈసారి తన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ భారీ మెజార్టీతో గెలిపించాలని మీకు అన్ని విధాల అండగా ఉంటానని మీ అందరి ఆశీస్సులు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎన్ డి సి సి బ్యాంక్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, నుడా డైరెక్టర్ అభిలాష్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈగ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు


మోపాల్ : పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే


జక్రాన్‌పల్లి :గులాబీ కండువాలు వేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు విలువైనది

- ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్
- ఓటును సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
- జిల్లా స్వీప్ నోడల్ అధికారి సురేష్

నవతెలంగాణ-బోధన్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైందని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి ధర్మ నాయక్ అన్నారు. శుక్రవారం బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మనాయక్ మాట్లాడుతూ... పోలింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. డెమోక్రసీని కాపాడుకోవాలంటే ఒకే ఒక్క ఆయుధం ఓటు అని అన్నారు. ఒక ఓటు ఒక మంచి సమాజాన్ని సృష్టిస్తుందన్నారు. ఓటు వజ్రాయుధం.. అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు అవసరన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటుహక్కే ఆధారమన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల మన డెమోక్రసీ ఇంత గట్టిగా నిలబడడానికి కారణం మన రాజ్యాంగమన్నారు. చాలా దేశాలలో సివిల్ రైట్స్ లేవన్నారు. దేశపౌరునికి దేశం ఇచ్చిన గొప్ప బహుమతి ఓటు హక్కు అని తెలిపారు. మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకొనే శక్తి ఓటు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. అందువల్ల ఓటు వివేకంతో, విజ్ఞతతో వేయాల్సిన బాధ్యత పౌరులపై ఉందన్నారు. మనల్ని పాలించే అవకాశాన్ని మంచి వారికి, సమర్థులకు ఇవ్వడం ద్వారా ఇది సాధ్యపడుతుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో, ప్రజాస్వామ్య మనుగడకు ఓటుహక్కే కీలకమని స్పష్టం చేశారు.

జిల్లా స్వీప్ నోడల్ అధికారి సురేష్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఓటును నిజాయితీగా వేయాలని, బహుమతులు, మద్యం, డబ్బుకు తలొగ్గెద్దని హితవు పలికారు.

బోధన్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ మాట్లాడుతూ... ఓటు ఎంతో విలువైనది, శక్తివంతమైనదని, ఓటు ద్వారా మంచి నాయకుని ఎన్నుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఓటు హక్కుపై గ్రామాల్లో ప్రజలను చైతన్య వంతులను చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు.



మాట్లాడుతున్న అధికారి

బహుమతులు ప్రధానం

తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఓటుహక్కుపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం తమ పాటలతో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి ఎస్ కె రసూల్ బీ, డిఆర్ డిఏ అదనపు పిడి సంజీవ్, కామర్స్ అధ్యాపకులు వినయ్ కుమార్, పలువురు ముఖ్య అతిథులు ప్రసంగించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.రంగరత్నం, కోఆర్డినేటర్ వీర ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న అధికారి

ఆడపిల్లల ఆత్మరక్షణకు కరాటే ఉపయోగం

- సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్

నవతెలంగాణ-ఏర్గట్ల



ఆడపిల్లల ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని ఏర్గట్ల సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ప్రభుత్వ పాఠశాల, తడపాకల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నవంబర్ 1 నుండి జనవరి 31 వరకు మూడు నెలలు కరాటే క్లాసులను కరాటే మాస్టర్ అవినాష్ నిర్వహిస్తారని అన్నారు. కరాటే విద్యార్థులకు ఆత్మరక్షణ కోసమే కాకుండా, మానసిక దృఢత్వానికి దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారిణి సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి, మహమ్మద్ జావేద్ పాల్గొన్నారు.

బోధన్ నియోజకవర్గ

అభివృద్ధికి నిరంతరం పాటుపడతా

- హస్త కళల మాజీ చైర్మన్ అమర్‌నాథ్ బాబు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గ అభివృద్ధికి తాను నిరంతరం పాటుపడడానికి కృషి చేస్తానని మాజీ రాష్ట్ర హస్త కళల చైర్మన్, పెంటాఖుర్దు సొసైటీ చైర్మన్ అమర్ నాథ్ బాబు అన్నారు. బోధన్ పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంత మంది ఎమ్మెల్యేలు మారిన బోధన్ ప్రగతి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక స్పృహ కలిగిన సంఘ సేవకులను, మేధావి వర్గాలను ఏకంచేసి వారి సూచనలు, సలహాలతో త్వరలో ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటుచేసి బోధన్ అభివృద్ధికి ఉద్యమించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 4న పీఆర్టీయూ భవన్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న


మాట్లాడుతున్న అమర్‌నాథ్‌బాబు

బోధన్‌కు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, బోధన్‌లో జేఎన్టీయూ కాలేజీ, ఫుడ్ ఇండస్ట్రీస్ నెలకొల్పాలని ఈ 10 సంవత్సరాల కాలంలో విన్నవించిన ఫలితం లేకపోయిందని అన్నారు. కావున సామాజిక ఉద్యమకారులతో కలిసి తన భవిష్యత్ కార్యాచరణతో ముందుకు సాగుతానని అన్నారు. సమావేశంలో నాయకులు సాయిలు ఉన్నారు.

పోలింగ్ బూత్‌లో ఓటర్లకు అన్ని సదుపాయాలు కల్పించాలి

- ఎలక్షన్ సెక్టర్ ఆఫీసర్ శ్రీధర్

నవతెలంగాణ-జక్రాన్ పల్లి

పోలింగ్ బూతులలో ఓటర్లకు అన్ని సదుపాయాలు కల్పించాలని ఎలక్షన్ సెక్టర్ ఆఫీసర్ శ్రీధర్ అన్నారు. మండలంలోని పుప్పాలపల్లి, మాదాపూర్, సికింద్రాపూర్, జక్రాన్‌పల్లిలో పోలింగ్ బూత్‌లను సందర్శించి తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని హైస్కూల్, గ్రామపంచాయతీ, గ్రామచావిడి లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అన్ని బూత్‌లలో మరుగుదొడ్లు, వికలాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని, వీల్‌చైర్ అందుబాటులో ఉంచాలని అన్నారు. విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని గ్రామం పంచాయతీ సెక్రెటరీ నరేష్‌ను ఆదేశించారు. కారోబార్ ఇందూర్ రాజు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


పరామర్శిస్తున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని తానాకలాన్ గ్రామానికి చెందిన గణపతి రెడ్డి భార్య లక్ష్మి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు కార్యకర్తలు బాలిక కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రత్నాకర్ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

ఏపార్టీ ప్రచారం అయినా కూలి కావాలి

- జోరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న మహిళలు
- సాగు పనులకు కూలీల కొరత

నవతెలంగాణ-బోధన్

ఎన్నికల ప్రచార సంగ్రామం ప్రస్తుతం జోరుగా ఉండడంతో ఆయా రాజకీయ పార్టీలు గ్రామాలలో ఒకరికొకరు ధీటుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయా పార్టీల నాయకులు తమ వెంట జన బలం ఎక్కువగా కనిపించడానికి మహిళలను, యువకులను అందరిని సమీకరిస్తున్నారు. గ్రామంలో అభ్యర్థులు ప్రచారానికి వచ్చినప్పుడు మహిళలను భారీ సంఖ్యలో ఉండేటట్లు చూసుకుంటున్నారు. దాంతో ఆయా గ్రామాలలో ప్రధాన రహదారులు, కాలనీలు ప్రచారంలో వచ్చే వారితో సందడిగా మారాయి. ఈనెలో చివరన ఎన్నికలు ఉండడంతో రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని మరింత జోరు పెంచాయి.



వ్యవసాయ పనుల కంటే ప్రచారానికే మక్కువ...

రాజకీయ పార్టీలు ప్రతి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండడంతో ఆ గ్రామానికి సంబంధించిన వారందరినీ ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు తీసుకువస్తున్నారు. ప్రస్తుతం వరి కోతలు ముగిసే దశలో ఉండడం, వరి కోతలు కూడా యంత్రాలతో చేపట్టడంతో మహిళలకు కూలి పనులు లేకుండా పోయాయి దాంతో ఇంటి వద్ద ఖాళీగా ఉండడంతో రాజకీయ పార్టీలు మహిళలను ప్రచారానికి ఉపయోగించుకుం టున్నారు. ఒక్కొక్కరికి రెండు గంటలసేపు ప్రచారం చేపడితే 200 రూపాయల నుండి 300 రూపాయలు చెల్లిస్తున్నట్లు సమాచారం. దాంతో మహిళలు పోటీపడి ప్రచారంలో పాల్గొంటున్నారు. ఏ పార్టీ అయితే మాకేంటీ మాకు కూలి డబ్బులు కావాలి అంటూ పలువురు మహిళలు కాలనీలలో చర్చించుకుంటున్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా వారు ప్రచారంలో ఉన్నప్పుడు భారీ ఎత్తున జనం ఉంటే అంత పెద్ద ప్రచారంగా భావిస్తున్నారు. యువకులకు పురుషులకు మహిళలకు ప్రస్తుతం రోజు వృధా కాకుండా కూలీ డబ్బులు వస్తున్నట్లుగా ఉంది. ఆయా పార్టీల కార్యకర్తలకు నాయకులు ఏ లోటు లేకుండా చూసుకోవడంతో వారు తీరిక లేకుండా ప్రచారం పనులలో బిజీగా మారారు.



గులాబి వనమైన ఆలూర్ బైపాస్ రోడ్డు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఆలూర్ బైపాస్ రోడ్డు వద్ద శుక్రవారం నిర్వహించిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ గులాబీ వనమైంది. మహారాష్ట్రతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. అభిమాన నేతను చూసేందుకు జనం ముందుకు వచ్చారు. ఎటు చూసినా జనంతో సభాప్రాంగణం కిక్కిరిసిపోయింది. జై కెసిఆర్.. జై తెలంగాణ నినాదాలు మార్మోగాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగాన్ని ప్రజలు ఆసక్తిగా విన్నారు. సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను వివరించే సమయంలో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డిని గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ చేతులెత్తి మద్దతు పలికారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు గులాబీ జెండాలు కండువాలతో తరలి రావడంతో సభా ప్రాంగణం మొత్తం గులాబీమయ మైంది. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు..

రాత్రి కాంగ్రెస్‌లోకి ఉదయం సొంత గూటికి

నవతెలంగాణ - మెండోర


మాట్లాడుతున్న తోట మల్లేష్

సోనేపేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తోట.మల్లేష్ గురువారం రాత్రి ముత్యాల.సునీల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరి , తిరిగి శుక్రవారం ఉదయం బీఆర్ఎస్ అయిన సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో తోట మల్లేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ గురువారం రాత్రి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో సోన్‌పేట్ గ్రామసభలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తర్వాత మనసు మార్చుకొని శుక్రవారం ఉదయం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నానని అన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలి

- పౌర సరఫరాల కమిషనర్ అనిల్ కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి

నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా రైతుల నుండి ధాన్యం సేకరించి ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించాలని పౌర సరఫరాల కమిషనర్ అనిల్ కుమార్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి శుక్రవారం పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను, బాయిల్డ్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకుముందు కలెక్టరేట్ కు వచ్చిన కమిషనర్ అనిల్ కుమార్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులను దేశించి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం తూర్పారబట్టుటకు ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు అందించాలని, ఎటువంటి తరుగు తీయరాదని, అన్నారు. అనంతరం రైస్ మిల్లును సందర్శించి ధాన్యం వచ్చిన వెంటనే ఆన్ లోడ్ చేసుకోవాలని ఎటువంటి అభ్యంతరాలు చెప్పరాదని, లారీలను త్వరగా పంపించాలని,కోరారు.

ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ అభిషేక్ సింగ్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, ఇంచార్జి డిసిఓ సింహ చలం, సహాయ పౌర సరఫరాల ధ్దదికారి నిత్యానంద, డిప్యూటీ తహశీల్దార్ కిష్టయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బాజిరెడ్డి పరామర్శ


సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బాలనగర్ సర్పంచ్ కుటుంబాన్ని, మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుటుంబాలను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. మండలంలోని బాలనగర్ గ్రామ సర్పంచ్ నిహారిక మామ స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వడ్డెర ఐక్య సమితి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఓల్లెపు శంకర్ ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబాన్ని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా జక్రాన్ పల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కూతురు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని ం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ కుంచాల విమల రాజు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, మైదం రాజన్న, సికింద్రాపూర్ మాజీ ఉపసర్పంచ్ అప్పాల అరుణ్ కుమార్, జక్రాన్ పల్లి సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

ప్రజలకోసం పనిచేసే నాయకున్ని ఎన్నుకోవాలి

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- తడపాకల్‌లో ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తడపాకల్ గ్రామంలో గల రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శుక్రవారం తన తొలి ప్రచారాన్ని గుమ్మిర్యాల్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీలను చూడవద్దని ప్రజల కోసం పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు.2014 సంవత్సరానికి ముందు గుమ్మిర్యాల్ గ్రామాన్ని, ఇప్పుడు జరిగిన అభివృద్ధి చూడాలని అన్నారు. మార్పు, అభివృద్ధి కండ్లకు కట్టినట్టు కనిపించడం లేదా అని అడిగారు. గుమ్మిర్యాల్ గ్రామ రైతుల బాధలు తొలగించేందుకు 11 కోట్ల 40 లక్షలతో లిఫ్ట్ ఇరిగేషన్‌ను, పుష్కర్ ఘాట్‌ను, సబ్ స్టేషన్ నిర్మాణాలను చేశానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లనే కాక,ఈ గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లేందుకు బీటీ రోడ్ల నిర్మాణాలు చేపట్టానని, సంఘ భవనాలకు, గుడులకు నిధులు కేటాయించానని తెలిపారు.

కళ్యాణ లక్ష్మీ ,షాధి ముబారక్, రైతు బంధు, రైతు భీమా అందించానని, ఆసరా పింఛన్లు, బీడీ పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి దీవించి గెలిపించాలని కోరారు. ప్రచారానికి వస్తున్న వారంతా ఎలాంటి పనులు చేయలేరని, పైగా మభ్యపెట్టేమాటలు చెపుతున్నారని, వారిని నమ్మకండని అన్నారు. ఇందులో భాగంగా రైతు నాయకులు కోటపాటి,బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్ గడ్డం లింగారెడ్డి, ఉపసర్పంచ్ సంజీవ్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు క్యాతం సుభాష్, ఎఎంసి డైరెక్టర్ ముక్కెర దేవన్న, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

ప్రచారం జోరందుకున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-సదాశివపగర్

మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్‌యస్ పార్టీ ప్రచారం జోరందుకున్నది. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. మండలంలోని తుక్కోజివాడి మోడేగాం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడేల్లి గంగాధర్, కడుతల పీరయ్య. రమేష్ రావు ,సాకలి రాజు.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లోగల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, భద్రపరచి ఉన్న ఇతర ఎన్నికల సామాగ్రి వివరాలతో కూడిన రికార్డులను తనిఖీ చేశారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అనుకోని రీతిలో ప్రమాదాలు సంభవించిన సమయాల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన అగ్నిమాపక సామగ్రి, ఇతర పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్ సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



c m y k

బాన్సవాడ ఇందూర్ చంద్రశేఖర్‌కు?

- **బీసీకే అధిష్టానం మొగ్గు**

నవతెలంగాణ-వర్ని



బాన్సవాడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్ కు బీసీ కేటగిరిలో టికెట్ ఇచ్చే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం.అధిష్టానం సోమవారం వరకు అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అభ్యర్థి ఇందూర్ చంద్రశేఖర్ దరఖాస్తు చేసుకున్న వారికే టికెట్ ఇవ్వాలని స్థానిక అభ్యర్థి కే మద్దతు ఇస్తామని తెలిపిన 16 మంది అభ్యర్థుల ఆలోచన మేరకు, నియోజకవర్గంలో ఎక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు నిరాశ చెందకూడదని దృక్పథంతో బీసీ కోటాలో పలువురు దరఖాస్తు చేసుకొన్నారు. అందులో నుంచి అధిష్టానం గెలుపొందే వ్యక్తికే టికెట్ ఇవ్వాలని కోణంలో అభ్యర్థులను చూడగా ఇందూర్ చంద్రశేఖర్‌వైపు అధిష్టానం మొగ్గుచూపుతున్నట్టు సమాచారం. కాసుల బాలరాజు బిసపైనపటికీ గత మూడు సార్లు ఓటమి చెందినందున టికెట్ కోల్పోతున్నారు. బి సి లో ఇందూర్ చంద్రశేఖర్‌కు నియోజకవర్గంలో మంచి పట్టు, ఓటు బ్యాంకు కూడా ఉందని సర్వే లో తేలినట్లు మొదటి నుంచి అధిష్టానం ఆయనను గుర్తించినట్లు సమాచారం.నియోజకవర్గంలో బిసిల ఓట్లు అధికంగా ఉండటంతో పాటు బిజెపి అభ్యర్థి బీసీ ఉండటంతో ఆ ఓటు బ్యాంకు కాంగ్రెస్ కైవసం చేసుకోవాలంటే కాంగ్రెస్ కు ఇందూర్ చంద్రశేఖర్ ను పరిశీలనలోకి తీసుకున్నట్లు నియోజకవర్గం స్థాయి లీడర్స్ నుంచి తెలిసింది. 6 వ తేదీ వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేచి చూడాల్సిందే.

బాల్కొండ అసెంబ్లీలో నామినేషన్లు నిల్

- **వందమీటర్ల వరకు 144సెక్షన్**

నవతెలంగాణ-భీంగల్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మొదటి రోజు బాల్కొండ నియోజకవర్గంలో నామినేషన్లు దాఖలు కాలేదు. ఎన్నికల అధికారి, అడిషనల్ కలెక్టర్ చిత్ర మిశ్రా ఆధ్వర్యంలో నామినేషన్ లు స్వీకరిస్తున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు నామినేషన్ కేంద్రానికి ఇరు వైపుల వంద మీటర్ల వరకు 144 సెక్షన్ విధించారు. ఎస్సై హరిబాబు ఆధ్వర్యంలో బందో బస్తు ఏర్పాటు చేశారు. సివిల్, బీఎస్ఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో బందో బస్తు ఏర్పాటు చేశారు. బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానానికి మొదటి రోజు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని ఎన్నికల అధికారి చిత్ర మిశ్రా వెల్లడించారు.

బస్టాండ్ ప్రాంతంలో



బారికేడ్లు ఏర్పాటుచేసిన పోలీసులు

ప్రయాణికులు ఇబ్బందులు.

బాల్కొండ నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని భీమ్గల్ పట్టణ కేంద్రంలోని బస్టాండుకు ఆనుకొని ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయడంతో ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించి బారికేడ్లు ఏర్పాటు చేయడంతో బస్టాండ్‌కు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం మూడున్నర వరకు ఆ ప్రాంతంలో దుకాణాలన్నీ మూసి ఉంచారు.

థై బాక్సింగ్లో గోల్డ్ మెడల్ సాధించిన గంగోత్రి

- **అభినందించిన జెడ్పిటిసి**

నవతెలంగాణ-జక్రాన్ పల్లి



అభినందిస్తున్న జడ్పీటీసీ

మండలంలోని కలిగోట్ గ్రామానికి చెందిన మార్గం గంగోత్రి నిజామాబాద్‌లోని ఉమెన్స్ కాలేజ్‌లో డిగ్రీ చదువుతోంది. కాలేజ్ తరపున హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ థై బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. గంగోత్రిని ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అభినందించి సన్మానించారు. కోచ్ పన్నీరు శ్రీనివాస్‌ను గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జయ గిరిదర్ గౌడ్, సర్పంచ్ చేతన విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్, నాయక రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న భోజన్న ఉన్నారు.

ఎస్బి తండా ఉపసర్పంచ్ తిరిగి బీఆర్ఎస్‌లోకి

నవతెలంగాణ-ధర్పల్లి



గులాబీ కండువేసిన జడ్పీటీసీ జగన్

మండలంలోని ఎస్బి తండా ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి కాంగ్రెస్‌లో నుండి భారత రాష్ట్ర సమితి పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ ఆయనకు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట మాజీ సొసైటీ చైర్మన్ కిషోర్ రెడ్డి, నాయకులు శంకర్ నాయక్, దేవేందర్, తిరుమల్ పాల్గొన్నారు.

క్షత్రియ విద్యా సంస్థల ఆధ్వర్యంలో

అవినీతి వ్యతిరేక వారోత్సవాల ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న క్షత్రియ విద్యాసంస్థల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్

నవతెలంగాణ-ఆర్మూర్

అవినీతి వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల, పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలి నిర్వహించినారు. ఈ ర్యాలిని క్షత్రియ విద్యాసంస్థల కార్యదర్శ అల్జాపుర్ దేవేందర్ జెండా ఊపి ప్రారంబించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి చీడ పురుగులా పట్టిన అవినీతిని పారద్రోల డానికి మీరంతా ముందుకు రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. లంచం తీసుకోవడం ఎంత నేరమో.. ఇవ్వడం కూడా అంతే నేరమని అన్నారు. ప్రిన్సిపల్ ఆర్కే పాండే, వైస్ ప్రిన్సిపాల్ బండారి నరేందర్, ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహస్వామి పాల్గొన్నారు. పీఎల్ఎన్ స్వామి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని భవిష్యత్‌లో మీరంతా నిజాయితిగా ఉద్యోగ ధర్మం నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 31 నుండి నవంబర్ 5 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రేరణగా తీసుకొని ప్రతీ వ్యక్తి నిజాయితిని కలిగి యుండాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అవినీతి వ్యతిరేక ఉద్యమ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

బహిరంగ సభకు తరలిన కార్యకర్తలు

నవతెలంగాణ-డొంకేశ్వర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆలూరు బైపాస్ రోడ్ బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు సిర్పూర్ గ్రామ అధ్యక్షుడు ఎడమ దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలతో తరలివెళ్లారు. కార్యక్రమంలో నూతికాడి గంగారెడ్డి, రాజారెడ్డి, వినోద్ కుమార్, ధనుష్, యేరం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షకీల్ గెలుపుకోసం బడాపహాడ్‌కు పాదయాత్ర

నవతెలంగాణ-బోధన్



పాదయాత్ర ప్రారంభిస్తున్న నర్సారెడ్డి

సాలూర మండల సాలంపాడ్ గ్రామానికి చెందిన చాంద్ పాష అనే బీఆర్ఎస్ కార్యకర్త ఎమ్మెల్యే షకీల్ అమేర్ మూడవ సారి గెలుపొందాలని కోరుతూ పాదయాత్ర చేపట్టారు. సాలంపాడ్ గ్రామం నుండి బడాపహాడ్ పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను నాయకులు నర్సారెడ్డి ప్రారంభించారు.

అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమిద్దాం

- **సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న ఆకుల పాపయ్య

అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమిద్దాం అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్లో అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా అమరవీలను స్మరిస్తూ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అమరవీరులకు నివాళులర్పించి ప్రసంగించారు భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం అనేకమంది వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం అంకితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్నికల వాతావరణమున్న తరుణంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను ఏర్పడకుండా ఓటర్లు, ప్రజలు చైతన్యవంతంగా ఉండాలన్నారు. గత పాలకులు చేసిన మోసాలను మరిచిన హామీలను ఓట్ల అడగడానికి వచ్చిన సందర్భంలో నిలదీయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ డివిజన్ సెక్రెటరీ వేల్పూర్ భూమన్న మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం ప్రాణాలర్పించిన వీరుల ఆశయ సాధనకు పోరాడుతామన్నారు. తెలంగాణలో దొరల పాలనను తరిమికొట్టి ప్రజా పాలనకు పునాది వేయాలన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న న్యూ డెమొక్రసీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నిజామాబాద్ నగర కార్యదర్శి పరుచూరి శ్రీధర్, నీలం సాయిబాబా, మహిళా సంఘం అధ్యక్షురాలు ఆకుల అరుణ, నాయకురాలు అరుణ రేఖ, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు వనమాల సత్యం సాయి రెడ్డి ఎర్రన్న జేబి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన డాకూరి చక్రవర్తి చికిత్స పొందుతూ మృతి చెందినటు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. గత నెల 23న డాకూరి చక్రవర్తి తన కొడుకుతో కలిసి తన బైక్‌పై కమ్మర్‌పల్లిలోని తన షాప్ కి వెళు తున్నాడు. అదే సమయంలో జామామస్జిద్ దగ్గర 63వ నెంబరు జాతీయ రహదారిపై ఎదురుగా గ్రామానికి చెందిన కరిపే మారుతి అనే వ్యక్తి తన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌తో అతి వేగంగా వచ్చి ఢీ కొట్టాడు. ఇద్దరు బైక్ మీద నుండి కింద పడ్డారు. రోడ్డు ప్రమాదంలో చక్రవర్తి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చక్రవర్తిని నిజామాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. గురువారం అర్ధరాత్రి పరిస్థితి విషమించి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. శుక్రవారం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

c m y k

చరిత్ర సృష్టించేందుకు కామారెడ్డి ప్రజలు సిద్ధంగా ఉండాలి

- కేసీఆర్ గజ్వేల్‌లో 2 సార్లు గెలిచినా అభివృద్ధి శూన్యం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

సీఎం కేసీఆర్‌ను తమ ఓట్లతో ఓడగొట్టి చరిత్ర సృష్టించేం దుకు కామారెడ్డి ప్రజలు సిద్ధంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేపీ అభ్యర్థి తరఫున ప్రచారం శుక్రవారం చేపట్టారు. కిషన్ రెడ్డికి పొందుర్తి నుంచి బీజేపీ శ్రేణులు భారీగా బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం రాజారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన బూత్ విజయ్ అభియాన్ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

తెలంగాణలో కేంద్రం రోడ్లు వేస్తే కేసీఆర్ వేసినట్టుగా చెప్పుకున్నాడనీ, కేసీఆర్ కుటుంబమే బంగారు కుటుంబం అయిందన్నారు. కొన్ని కోట్ల అవినీతికి పాల్పడ్డాడు అని విమర్శించారు. 5 లక్షల



బైక్‌ర్యాలీలో బీజేపీ శ్రేణులు

కోట్లు అప్పు చేసిన కేసీఆర్ ను ఓడించాలి, కేసీఆర్ పోవాలి. రైతు ప్రభుత్వం రావాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇస్తే రైతు రుణమాఫీ చేస్తాను అని నిన్న అంటున్నారు. ఇన్నేళ్ళుగా కేసీఆర్ ఎందుకు చేయలేదన్నారు. 9 సంవత్సరాలుగా ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని ప్రభుత్వం ఏదైనా అంటే అది కెసిఆర్ ప్రభుత్వం మీద అన్నారు. టీఎస్పీఎస్సి ద్వారా 18 పరీక్షలు రద్దయ్యాయని అన్నారు.

కామారెడ్డిలో బెల్లం తయారు చేసి అమ్ముకునే రైతుల పొట్ట కొట్టారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని మోసం చేశారు. ఏళ్ల తరబడి మిగిలిపోయిన పసుపుబోర్డు హామీ నెరవేర్చిన ఘనత బీజేపీది, కేసీఆర్ ఇక్కడికి వచ్చి ఎన్నికోట్లు ఖర్చు పెట్టినా ఇక్కడి ప్రజలు అమ్ముడుపోయేవాళ్ళు కాదు, కేసీఆర్ కు ప్రజల మీద, ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు, కామారెడ్డి ప్రజలు అంగట్లో పశువులు కాదు.. పులిబిడ్డలు అని నిరూపించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఈ రాష్ట్రంలో కామారెడ్డి నుంచే మార్పు రావాలి. ఈటెల రాజేందర్ గజ్వేల్ వెళ్ళాడు. అందుకే కేసీఆర్ కు వణుకుపుట్టింది. రెండింటిలో ఒకచోట అయినా గెలుస్తానో లేదో అని కేసీఆర్ కు భయం పట్టుకుంది. ఒకచేతిలో పింఛన్ పెట్టి మరోచేతితో లాక్కుంటున్నాడు, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల భవిష్యత్తు కామారెడ్డి ప్రజల చేతిలో ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో తస్మాత్ జాగ్రత్త.. దానికి ఓటు వేస్తే పెనం మిడి నుంచి పొయిలో పడ్డట్టే, బీఆర్ ఎస్ వాళ్ళు బర్రెలు తింటే, కాంగ్రెస్ వాళ్ళు ఏనుగులు తింటారు. 75 సంవత్సరాలు దేశాన్ని దోచుకుందని విమర్శించారు.

తాగునీటి ఎద్దడి తీర్చుతలే

- సర్పంచ్ గైక్వాడ్ ప్రకాశ్ ఆవేదన



బోరు వద్ద ఖాళీ బిందెలతో గ్రామస్తులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని తడి ఇప్పర్గా గ్రామంలో తాగునీటి ఎద్దడి తీర్చడం లేదని సర్పంచ్ గైక్వాడ్ ప్రకాష్ శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు తాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. 50 ఏండ్లుగా సమస్య ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయాడు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయని, అభ్యర్థులు ప్రచారానికి వస్తారని, ముందుగానీటి సమస్య తీర్చి ప్రచారానికి రావాలని డిమాండ్ చేశారు. 'పచాస్ సాల్సే పీనేక పానిక ప్రాబ్లం పరిష్కార్ నహిహోరా బోల్కే' సర్పంచి ఆవేదన వ్యక్తం చేశాడు.

కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించండి

నవతెలంగాణ-దోమకొండ

సీఎం కేసీఆర్‌ను లక్ష మేజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. దోమకొండ మండల కేంద్రంలో శుక్రవారం భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రావు జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ములో సీఎం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శారద నాగరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్, సర్పంచ్ అంజలి, ఎంపీటీసీ సభ్యులు కడారి రమేష్ నిమ్మ శంకర్ నాయకులు నల్లపు శ్రీనివాస్ బొమ్మెర శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాయకుడో వైపు.. కార్యకర్తలు మరోవైపు

- సుభాశ్‌రెడ్డి అనుచరులు.. బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-సదాశివపగర్

నాయకుడు ఓ వైపు వెళ్తే.. కార్యకర్తలు మరోవైపు వెళ్లారు. కాంగ్రెస్ నుంచి టికెట్ రాకపోవడంతో వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి బీజేపీ పార్టీలో చేరగా.. ఆయన అనుచరులు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండంలోని ఉత్నూర్ గ్రామానికి చెందిన వడ్డెపల్లి అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే జాజాల సురేందర్ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో కొత్తగొళ్ళ రమేష్, మహిపాల్, మోహన్, రాజు, శ్రీనివాస్, మంగలి రమేష్, గంగారాం, మహేందర్ తదితరులు



బీఆర్ఎస్‌లో చేరిన వడ్డెపల్లి అనుచరులు

చేరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివపటేల్, వీడీసీ చైర్మన్ నరేందర్ రావు, సంతోష్ రావు, ఇమ్రాన్ పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశీలించిన ఎస్‌సిఈఆర్‌టి సంస్థ



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని భిక్కనూర్, బస్వాపూర్ గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధక సంస్థ (ఎస్‌సిఈఆర్‌టి) సిఐపిఎస్ అడ్వైజర్ ప్రొఫెసర్ రవికాంత్ రావు, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ అర్జున్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి అమలు తీరు, పాఠశాలలో జరిగే వినూత్న అభ్యసన కార్యక్రమాలు, అమలు గురించి వివరాలు ఉపాధ్యాయులతో చర్చించారు. భిక్కనూరు పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులతో పాఠశాల అమలుతీరును చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, జయదేవ్, కవిత, ఎంఈఓ సిఓ వైద్య సంపత్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ పరీక్షలు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని భవిత సెంటర్లో విద్యనభ్యసిస్తున్న 9 మంది వికలాంగ విద్యార్థులకు ఉచిత ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ విశాలాక్షి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవయవ లోపల వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు వారి మనుగడకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఇంటి వద్ద చిన్న చిన్న వ్యాయామ ఆసనాలను క్రమము తప్పకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయుడు కమల్ కిషోర్ , గంగాధర్ , తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో కంటివైద్య శిబిరం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆప్తలమిక్ అసిస్టెంట్ హరి కిషన్ రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించగా 6 మంది వృద్ధులకు ఐ ఓ ఎల్ ఆపరేషన్ నిమిత్తం బోధన్ కంటి పత్రికి రెఫర్ చేసినట్టు తెలిపారు. 18 మందికి దృష్టిలోపం గలవారికి కంటి అద్దాలకు గాను సూచించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ శివ కుమార్ , డాక్టర్ సమద్ పాల్గొన్నారు.

మాయ మాటలు చెప్పే పార్టీలను నమ్మొద్దు : బీఎల్ఎఫ్



బీఎల్ఎఫ్ అభ్యర్థి తరఫున ఇంటింటి ప్రచారం చేపట్టిన నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

మాయమాటలు చెప్పి మోసం చేసే వ్యక్తులను నమ్మవద్దని బిఎల్ఎఫ్ అభ్యర్థి సిరిగాద సిద్దిరాములు సతీమణి సిరిగాద సబితా అన్నారు. శుక్రవారం కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి, పాత రాజంపేటలో ఇంటిటికి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ బీడీ కార్మికులకు జీవన భృతి ఇస్తామని ఆశ చూపి 2014 సంవత్సరం కటాఫ్ డేట్ పెట్టడంతో చాలామందికి అన్యాయం జరిగిందని వారి కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నామన్నారు. డబల్ బెడ్ రూమ్ ల విషయంలో అలానే జరిగిందని తెలిపారు. అలాంటి పార్టీలను నమ్మకుండా ఎప్పుడు మనతో పాటు ఉండే మన మనిషి అయినటువంటి సిరిగాద సిద్దిరాములును గెలిపించుకోవాలని ఆమె ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు, యం, ఆంజనేయులు, బిఎల్ ఎఫ్, జిల్లా నాయకులు, గంగా మణి, మల,సైనాజ్, లక్ష్మి, చంద్ర కళ,సాయి బాబా, గంగాధర్, అరుణ్, చంద్ర కాంత్ రెడ్డి, తలరి స్వామి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదికి పరామర్శ

నవతెలంగాణ-భిక్కనూర్



పరామర్శిస్తున్న డిప్యూటీ స్పీకర్

భిక్క నూరు పట్టణంలోని న్యాయవాది గజ్జెల బిక్షపతి తల్లి మల్లవ్వ మరణించిన విషయం తెలుసుకున్న శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. తల్లి మృతికి గల కారణాలు తెలుసుకొని ఓదార్చారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థల చైర్మన్ పున్న రాజేశ్వర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు విటల్, పట్టణ సర్పంచ్ తునికి వేణు, సింగిల్ విండో చైర్మన్ భూమయ్య, న్యాయవాదులు, తదితరులు ఉన్నారు.

ఆపదలో ఆదుకున్నారు.. బీఆర్ఎస్ చేరా

నవతెలంగాణ-రామారెడ్డి



ఆపదలో ఆసుపత్రిలో ఉన్నప్పుడు, స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదుకున్నందుకే బిజెపి పార్టీని వీడి బి ఆర్ ఎస్ లో చేరానని మండల బీజేవైఎం కార్యదర్శి మంగళపురం రమేష్ అన్నారు. మండలంలోని మోషన్ పూర్ గ్రామానికి చెందిన రమేష్ స్థానిక ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ఆపద వచ్చిందంటే, స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ ముందుండి ఆదుకునే మంచి గుణం ఉందని, ప్రజలు, వివిధ పార్టీల నాయకులు బి ఆర్ ఎస్ కు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వంగ సంతోష్ రెడ్డి, ఎంపీటీసీ ఉమాదేవి దత్త్రాద్రి, రాజేశ్వర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, చాకలి నరేష్, కళ్లెం రవీందర్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం మండల బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించినట్టు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటీ రమేష్ తెలిపారు. మండలంలోని మంబాజిపేట కొండాపూర్ కంచు మల్ మంబోజి పేట్ తాండ కొండాపూర్ తండాలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పథకాలు వివరించారు.

ప్రతి ఇంట్లో బీఆర్ఎస్ సంక్షేమం

• ఎన్నికల ప్రచారంలో హన్మంత్‌షిండే

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని బీఆర్ఎస్ జుక్కల్ నియోజకవర్గం అభ్యర్థి హన్మంత్‌షిండే అన్నారు. అందుకే రాష్ట్రంలోని ఏ గ్రామాలకు వెళ్లిన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘటన బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని పలు గ్రామాల్లో షిండే ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను మహిళలు అరతి తిలకం దిద్ది స్వాగతం పలికి నృత్యం డప్పుల చప్పుళ్ల తో గ్రామంలోకి ఆహ్వానించారు. కాటేపల్లి, కాటేపల్లి తాండ, బేగంపూర్, కాస్లాబాద్, వడ్లం,పెద్ద దేవిసింగ్ తండా,కుబ్యా నాయక్ తాండలలో ప్రచారం జోరుగా కొనసాగింది. ప్రచారంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గతంలో ఉన్న నాయకులు చెయ్యలేదని విమర్శించారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీ లకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు లేరని ఎద్దేవా చేశారు. దీంతో ఇతర ప్రాంతాల నుండి వస్తున్న నాయకులను పోటీలో దించుతున్నారాని ఎగతాళి చేశారు. మరొక్క సారి అధికారం లో రాగానే మహిళకు రూ.400 లకే సిలిండర్ అందజేస్తామని గుర్తు చేశారు. అంతే కాకుండా గతంలో ఉన్న నాయకులు ఏ అభివృద్ధి పనులు చేశారో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల రూపు రేఖలు మారిపోయిందని తెలిపారు. అభివృద్ధి పనులు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కె దక్కిందని ఆయన ప్రచారంలో వివరించారు. నేను లోకల్ వ్యక్తిని మీ బిడ్డను మీరు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించి దీవించాలని ఆయన ప్రజలకు కోరారు. అంతే కాకుండా నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వడ్లం గ్రామ చేరువును నీటితో నింపబోతున్నామని దింతో ఈ ఏరియాలో ఉన్న రైతులు మూడు పంటలు పండించుకోవచ్చని అన్నారు. ఇతర పార్టీల నాయకులు ఇచ్చే మోసపూరిత హామీలకు ప్రజలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నాయని కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 5 గంటల ఉచిత విద్యుత్ కూడా సరఫరా సక్యగా ఎస్తలేరని ఆయన ఎద్దెవా చేశారు. మండలంలోని ప్రతి తండాకు బిటి రోడ్డు మంజరు చేసి రోడ్డు సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, సర్పంచ్ మండల ఫోరమ్ అధ్యక్షుడు తిర్మల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ దేశాయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శివకుమార్ పటేల్, వైస్ ఎంపీపీ లక్ష్మి, గ్రామాల సర్పంచ్ విట్టల్, శివరాం, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న హన్మంత్‌షిండే

ప్రపంచ చెస్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో మెరిసిన ప్రతిభ

నవతెలంగాణ-పిట్లం

ప్రపంచ చెస్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో అండర్ 45 కేజీల బరువు విభాగంలో పిట్లం వాసి ప్రతిభ తన ప్రతిభ చాటింది. ఇటలీ దేశంలోని రీచియన్‌లో 5వ ప్రపంచ చెస్ బాక్సింగ్ పోటీలను గత నెల 8 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించిన పోటీలలో భారత జట్టు క్రీడాకారిణి తక్కడుపల్లి ప్రతిభ పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. గతేడాది టర్కీలోని అంటల్యలో నిర్వహించిన 4వ అంతర్జాతీయ చెస్ బాక్సింగ్‌లో స్వర్ణం కైవసంచేసుకున్నట్టు తెలిపారు. అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్లో 6 బంగారు పథకాలు ,2 రజత పథకాలు సాధించినట్టు ఆమె తెలిపారు. ఈ పథకాలను తల్లిదండ్రులు శ్యామల నర్సింగ్ రావుకు అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతిభను స్థానికులు అభినందించారు. తాను గెలుచుకున్న పథకాలు దేశానికి ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.



పతకంతో ప్రతిభ



రైతులతో, అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలి

• కేంద్రాలను తనిఖీ చేసిన సివిల్ సప్లయ్ కమిషనర్

నవతెలంగాణ-భిక్కనూర్

రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని సివిల్ సప్లయ్ కమిషనర్ అనిల్ కుమార్ సూచించారు. భిక్కనూర్ మండలంలోని బస్వాపూర్, అంతంపల్లి, భిక్కనూర్ గ్రామాలలో ఉన్న సొసైటీలను సివిల్ సప్లై కమిషనర్ అనిల్ కుమార్, జేసీ చంద్రమోహన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ పరిధిలోని ధాన్యం కొలుగోలు వివరాలు, రికార్డులు పరిశీలించారు. 17 కంటే తక్కువ తేమ శాతం ఉంటే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వివరించారు. రైతులు ధాన్యంలో తాళ్లు, చెత్త లేకుండా తీసుకువచ్చే విధంగా సూచనలు చేయాలని వ్యవసాయ అధికారులకు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టెంటు, మంచినీటి, మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లుల వివరాలు తెలుసుకొని రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అపర్ణ, మండల వ్యవసాయ అధికారి రాధా, ఏఈఓలు ఆనంద్, వినోద్, రజిత, సీఈఓలు మహేశ్వరి, శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పోచారం నామినేషన్

• తిమ్మాపూర్ నుంచి పార్టీ ప్రచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నిజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం నామినేషన్ వేయనున్నారు. మాజీ మంత్రిగా స్పీకర్‌గా విధులు నిర్వహించిన పోచారం ఇప్పటికే బాన్సువాడ నియోజకవర్గం నుంచి 8 సార్లు నామినేషన్ వేయగా ఏడుసార్లు గెలుపొందారు. నేటితో తొమ్మిదోసారి నామినేషన్ వెయ్యనున్నట్టు నాయకులు తెలిపారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి బరంకిడి గ్రామం నుంచి ప్రచారం మొదలుపెట్టేవారు. ఈసారి మాత్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో దర్శనం చేసుకుని తిమ్మాపూర్ గ్రామం నుంచి పార్టీ ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నామినేషన్ వేసేందుకు ఆనవాయితీగా వస్తున్న అంబాసిడర్ కారులో వెళ్లనున్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో

పౌరుల భాగస్వామ్యం కీలకం

• జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలుచేయడంలో పౌరుల భాగస్వామ్యం కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. శు క్రవారం జిల్లాకు నియమించిన వ్యయ పరిశీలకులు పరా శివమూర్తి , ఎస్పీ సింధు శర్మ తో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన సి-విజిల్, 1950, ఎం.సి.ఎం.సి.ల పనితీరును పరిశీలించి సంబంధిత నోడల్ అధికారులతో వాటిని నిర్వహిస్తున్న తీరును వ్యయ పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు సూచించిన మేరకు పౌరులు వాయిస్ మెస్సేజ్‌లను, ఫిర్యాదులను వాట్సాప్, ఈ మెయిల్ ఐడి ద్వారా కూడా తెలియపరచుటకు కంట్రోల్ రూమ్ లో తగు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి ఏదేని సమాచారం తమ దృష్టికి వస్తే వెంటనే ఫోటోలు, వీడియో లు, మెస్సేజ్ లను సి-విజిల్ యాప్, 7901678854 వాట్సాప్ నెంబరు, sla2023complaints.kmr@gmail.com మెయిల్ ఐడిల ద్వారా తెలియపరచాలన్నారు. సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుప్రక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని కోరారు. 1950 టోల్ ఫ్రీ నెంబరుకు డయల్ చేసి తెలపవచ్చుని , పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ గోప్యంగా ఉంచుతామన్నారు. 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ లో అన్ని ఏర్పాట్లు చేశామని ఉల్లంఘనలకు సంబంధించిన వివరాలతో పాటు ఎన్నికలకు సంబంధించి ఏదేని సమాచారాన్ని కూడా టోల్ ఫ్రీ నెంబరు ద్వారా తెలియపరచినచో సమాధానం చెబుతారని కలెక్టర్ తెలిపారు.

ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టము 1951, సెక్షన్ 127-ఏ ప్రకారం ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల కరపత్రాలు, గోడపత్రికలు, ఎన్నికల ప్రచార సామగ్రి అభ్యర్థుల అనుమతి, ఎం.సి.ఎం.సి. కమిటీ ఆమోదం మేరకు ముద్రించాలని తెలిపారు. ముద్రించిన వాటిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణల సంఖ్య తప్పక ఉండాలని సూచించారు



ఎన్నికల నియమావళి ఫిర్యాదుల పరిష్కారంపై వివరిస్తున్న శివమూర్తి

భయం లేకుండా ఓటు వేయండి

• నిజామాబాద్ ఏసిపి రవీందర్ రెడ్డి • ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ-ఎడపల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో యువత ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ ఏసిపి రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని జానకంపేట, ఎడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిజామాబాద్ ఏసిపి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్, స్థానిక పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ ఏసిపి రవీందర్ రెడ్డి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా యువత స్వతంత్రంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్సై విక్రంతోపాటు బోధన్, రెంజల్, నవీపేట్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ సిబ్బంది, పోలీసులు

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి చేశామని ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పెర్క శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేశారు. బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. రైతు బంధు పెంపుతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్‌ను బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ సాయిలు యాదవ్, మాజీ జడ్పీటిసి కిషోర్ యాదవ్, సర్పంచులు సాయిలు, శ్యామల శ్రీనివాస్ పాల్గొన్నారు.